నవభూమి
www.navabhoomi.in
5 హైదరాబాద్
ఆదివారం
22, జూన్, 2025

# ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్

**మిర్యాలగూడ నవభూమి జూన్ 21:-** తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తి ప్రదాత కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి శనివారం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ జయశంకర్ సారు తెలంగాణ కోసం చేసిన త్యాగం, తెలంగాణ ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. జయశంకర్ సార్ కేవలం ఒక విద్యావేత్త మాత్రమే కాదు, తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకుడన్నారు. ఆయన తెలంగాణ రాష్ట్రం సాధించాలనే దృఢ సంకల్పంతో ఎన్నో సంవత్సరాలు కృషి చేశారు. తెలంగాణ ప్రజలందరిలో చైతన్యం నింపి, ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తి అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడానికి, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడానికి మనమంతా కలిసి పనిచేయాలన్నారు. జయశంకర్ సార్ స్ఫూర్తితో మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతిఒక్కరం భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## యాద్గార్‌పల్లి జడ్పిహెచ్ఎస్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 21:-** అంతర్జాతీయ యోగా దినోత్సవం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు మిర్యాలగూడ స్పెషల్ ఆఫీసర్ జూలకంటి వెంకట్ రెడ్డి, ఎం.శేషగిరిశర్మ యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ నిత్యం యోగా చేయడం వలన శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడడంతో పాటు జ్ఞాపక శక్తి ,ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా యోగ పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించి నిత్యం సాధన చేయిస్తున్న పిడి వెంకట రత్నంనీ, ఉపాధ్యాయినీ , ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎంపిఓ ఎం.రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్, ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు చిన్న మసీదులో ఉచిత వైద్య శిబిరం

**మిర్యాలగూడ నవభూమి జూన్ 21:-** వారాహి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, డాక్టర్ ఎండీ. మసూద్ ఖాన్ ల అధ్వర్యంలో మెగా ఫ్రీ మెడికల్ క్యాంపు ఈ నెల 22న మిర్యాలగూడ సీతారాంపురం మస్జిద్ అరాఫత్(చిన్న మసీదు) ఆవరణలో నిర్వహింప బడుతుందని నిర్వాహకులు మసూద్ ఖాన్ తెలిపారు. క్యాంపులో మధుమేహ వ్యాధి, బిపి, పక్షవాతం, ఫిట్స్ అన్ని రకాల వ్యాధుల పరీక్షలు నిర్వహించి నిపుణులైనా వైద్యులతో రోగులను పరీక్షించి సలహాలు, సూచనలు ఇవ్వ బడును. డాక్టర్ కేసా రవి, డాక్టర్ గీతావాణి, డాక్టర్ సిహెచ్. వనిత,డాక్టర్ నిపుణ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించనున్నమన్నారు. థైరాయిడ్ పరీక్షలు గొప్ప తగ్గింపు ఫీజు పై చేస్తామని తెలిపారు. ప్రజలు మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ల

## బాల, బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### లీగల్ ఆఫీసర్ వేంకటసింహ



**మిర్యాలగూడ నవభూమి జూన్ 21:-** బాల, బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనీ బాలల హక్కుల పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ ఎం.వెంకటసింహా అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస నగర్ మోడల్ స్కూల్, కాలేజిలో బాలల చట్టాలు, సమస్యలు, బాల్యవివాహాలు, పోక్సో చట్టం, పర్సనల్ హైజినిక్ న్యూట్రిషన్, బాలల హక్కులపై శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ యం వేంకటసింహ, సూపర్వైజర్ ఆర్.వాణీ, పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ రూపశ్రీ, హెల్త్, డిపార్ట్మెంట్ , శ్రీనివాస్ , రెహానా, జయరాణి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రంజిత, ఆశ వర్కర్ కుమారి, అంగన్వాడీ టీచర్, దుర్గా భవాని, పిల్లలు పాల్గొనడం జరిగింది. అశ్విత ఎన్జీవో, జి కవిత పాల్గొన్నారు,

## 23, 24న సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు

### విజయవంతం చేయాలి:సిపిఎం నేత మల్లేశ్

**మిర్యాలగూడ నవభూమి జూన్ 21:-** ఈనెల 23, 24న మిర్యాలగూడ మండలంలోని యాద్గారుపల్లిలో ఎస్ఎన్డి ఫంక్షన్ హాల్లో సిపిఎం నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ తెలిపారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ శిక్షణ తరగతులకు నియోజకవర్గంలోని జిల్లా, మండల, పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి కార్యకర్తల్లో రాజకీయ చైతన్యం తీసుకు రానున్నట్లు తెలిపారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని, గ్రామాలలో ఎర్రజెండా ప్రతినిధులు గెలిచే విధంగా గ్రామంలో కార్యకర్తల కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటే విధంగా ప్రజల్లో చైతన్య%శీ% తీసుకురావాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎం.రవినాయక్, ఒన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, పాపిరెడ్డి, ఉన్న%శీ% వెంకటేశ్వర్లు, దయానంద్ పాల్గొన్నారు.



### కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఘనంగా యోగా కార్యక్రమం

**మహబూబాబాద్ టౌన్ జూన్ 21, నవభూమి ప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 6:00 నుంచి 7:30 గంటల వరకు యోగా కార్యక్రమం అత్యంత ఉత్సాహంతో, ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంతో పాటు, యోగా ద్వారా శారీరక, మానసిక సమతుల్యతను సాధించే లక్ష్యంతో జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక ప్రజలలో యోగా పట్ల అవగాహన కల్పించడంలో, ఆరోగ్య స్పృహను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. ప్రముఖ యోగా గురువు, ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ జె.వి.ఎన్. చారి ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఆయన మార్గదర్శకత్వంలో, హాజరైన సుమారు 50 మంది యోగా సాధకులు వివిధ యోగాసనాలు, ప్రాణాయామ వ్యాయామాలు, ధ్యాన సాధనలను అభ్యసించారు. డాక్టర్ చారి మాట్లాడుతూ, యోగా శరీరానికి శక్తిని, మనస్సుకు ప్రశాంతతను అందిస్తుందని, రోజువారీ జీవనంలో యోగాను అలవాటు చేసుకోవడం వల్ల ఒత్తిడిని తగ్గించడంతో పాటు, ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా యోగా యొక్క ప్రాముఖ్యతను సమాజంలో మరింతగా ప్రచారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాళోజి వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ, గౌరవ సలహాదారులు మైస నాగయ్య, అధ్యక్షులు ఎన్. వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, యోగా గురువు పరమేశ్వర్‌తో పాటు 50 మంది వాకర్స్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ, యోగా భారతీయ సంస్కృతిలో ఒక అమూల్యమైన భాగమని, దీనిని ప్రతి ఒక్కరూ ఆచరించడం ద్వారా సమాజంలో ఆరోగ్య స్పృహ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం స్థానిక యువత, వృద్ధులు, మహిళలతో సహా అన్ని వయసుల వారిని ఆకర్షించింది. యోగా సాధనలో పాల్గొన్నవారు తమ అనుభవాలను పంచుకుంటూ, ఈ కార్యక్రమం తమ శారీరక, మానసిక శ్రేయస్సును మెరుగుపరిచిందని తెలిపారు. కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఈ విధమైన





కార్యక్రమాలను భవిష్యత్తులో మరింతగా నిర్వహించి, యోగా అభ్యాసాన్ని ప్రజల్లో విస్తృతం చేయాలని సంకల్పించింది. ఈ కార్యక్రమం స్థానిక సమాజంలో యోగా పట్ల ఆసక్తిని పెంచడంతో పాటు, సమాజ ఆరోగ్యానికి ఒక ముందడుగుగా నిలిచింది.

### ఏజెన్సీలో భూ భారతి చట్టాన్ని

# ఆదివాసీలకే వర్తింప జేయాలి

◆ అవినీతికి పాలపడుతున్న రెవిన్యూ అధికారులపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న ఆదివాసీ నవనిర్మాణ సేన మండల అధ్యక్షులు మోడెం నాగరాజు

**ఇప్పగూడెం జూన్ 21 నవభూమి:-** ఏజెన్సీ లో భూ భారతి దరఖాస్తు గడువు తేదీ పొడిగించాలి 2018 భూ ప్రక్షాళన సమయం లో షెడ్యూల్ ప్రాంతమైన వాజేడు మండలం లోని వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి వలస గిరిజనేతరుల హస్తగతం అయిందని ఆదివాసీ నవనిర్మాణ సేన మండల అధ్యక్షులు మొడెం నాగరాజు ఆరోపించారు. ప్రభుత్వ భూములన్నీ వలస గిరిజనేతరులు ధరణి లోని కొన్ని లొసుగులను అడ్డు పెట్టుకొని వేలాది ఎకరాల భూములను కాజేశారని అన్నారు. కేరళ ఫోరెన్సిక్ ఆడిట్ సంస్థ ద్వారా పట్టాల కోసం గిరిజనేతరులు సమర్పించిన నకిలీ సెటిల్మెంట్ పట్టాలు, వివిధ డాక్యుమెంట్స్ లను మరోసారి పరిశీలించి ఫోరెన్సిక్ ఆడిట్ చేపించాలని ఆయన అన్నారు. శనివారం ఆయన ఇప్పగూడెం గ్రామం లోని ప్రజల చేత ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. భూ భారతి చట్టం పైన ఆదివాసీలకు ప్రత్యేక అవగాహనా కల్పించారు. భూ భారతి చట్టం పైన ఆదివాసీలకు సమగ్ర అవగాహన అధికారులు కల్పించక పోవడం కారణంగానే ఇంకా అనేకమంది దరఖాస్తు చేసుకోలేక పోయారని అన్నారు. దరఖాస్తూ గడువు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ఏరియాలో భూ భారతి చట్టాన్ని ఆదివాసీలకే మాత్రమే వర్తింప జేయాలనీ వలస గిరిజనేతరులకు కాదని తెలిపారు. 1970 తర్వాత షెడ్యూల్ ఏరియాలో



గిరిజనేతరులకు పట్టాలు చేయరాదని ఎల్ టి ఆర్ చట్టం చెప్తున్నా నేటికీ ప్రభుత్వ భూములను కబ్జా చేసిన గిరిజనేతరులకు ఎందుకు పట్టాలు చేస్తున్నారని ప్రశ్నించారు. అడిగేవారు లేరని తమకు ఇష్టం వచ్చినట్టు రెవిన్యూ అధికారులు వలస గిరిజనేతరులకు పట్టాలు చేస్తున్నారని ఆరోపించారు.

వాజేడు మండలం లో సమగ్ర రీ సర్వే చేపిస్తే అధికారుల అవినీతి బాగోతం బట్టబయలు అవుతుందని అన్నారు. ప్రభుత్వ భూములను దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న ఆదివాసీలకు పట్టాలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పర్షిక. రాజేందర్,కోర్స.చందు, మోడెం. శ్రావణ్, కుంజా. అనిల్, పూనెం. విజయ భాస్కర్, కుంజా. సునీల్. కోర్స. మోహన్ తేజ పాల్గొన్నారు

### చట్టాలపై ప్రతి ఒక్కరికి

# అవగాహన కలిగి ఉండాలి

◆ వికారాబాద్ జిల్లా కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు

**పరిగి,జూన్ 21 (నవభూమి)** చట్టాల పైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని వికారాబాద్ జిల్లా కోర్టు, డిఎల్ఎస్ఎ సెక్రటరీ వెంకటేశ్వర్లు అన్నారు. అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం పరిగి పట్టణంలో ఎంపిడిఓ హాలులో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సు కారక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చైల్డ్ లేబర్ చట్టం గురించి మాట్లాడుతూ..పసి పిల్లలను చదివించాలని,18 సంవత్సరాల లోపు పిల్లలు చదువుకోవాలని ఆయన సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్నట్లైతే వారిపై చట్టారీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. బాల్యవివాహాల చట్టం గురించి వివరిస్తూ బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లిళు చేయాలని చట్టం చెబుతుందని అందుకు అనుగుణంగానే నడుచుకోవాలని తెలిపారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వరకట్న వేధింపులకు గురైన మహిళలకు వరకట్న వేధింపుల చట్టం ఉందని ఆ చట్టం గురించి మహిళలు తెలుసుకోవాలన్నారు. అదే విధంగా సీనియర్ సిటిజన్ యాక్ట్ కూడా ఉందని తల్లిదండ్రుల ఆస్తులను తీసుకుని వదిలేస్తే సీనియర్ సిటిజన్ యాక్ట్ పని చేస్తుందని అలాంటి సమయంలో ఆర్డీవో ద్వారా విచారణ జరిపించి తల్లిదండ్రుల సంక్షేమం చూసుకోవడానికి ఈ చట్టం పనిచేస్తుందన్నారు. ఉపాధిహామీ చట్టం ద్వారా గ్రామాల్లో కార్మికులకు ఉపాధి కల్పించడానికి తీసుకురావడం జరిగిందని ఈ చట్టాలు కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు లేబర్ చట్టం ఉందని ఆ చట్టం గురించి కూడా తెలుసుకోవాలన్నారు. లేబర్ కార్డ్ పొందిన ప్రతి కార్మికుడికి ఇన్సూరెన్స్ వర్తిస్తుందని, అలాగే కార్మికుడి కూతురు పెళ్లి లకు, డెలివరీలకు ప్రోత్సాహం కింద నగదు లభిస్తుందన్నారు. ఇతర చట్టాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమం ఏర్పాటు చేసిన అంకిత స్వచ్ఛంద సంస్థ ను ఆయన అభినందించారు. అనంతరం లేబర్ కార్డు ద్వారా లేబర్ ట్రైనింగ్ పొందిన కార్మికులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప, లీగల్ ఎయిడ్ కాన్సిల్ అడ్వకెట్లు వెంకటేష్, రాములు,






శ్రీనివాస్, అంకిత స్వచ్ఛంద సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ డానియల్, వికారాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, లీగల్ ఎయిడ్ కాన్సిల్ అడ్వకెట్లు వెంకటేష్,రాములు, శ్రీనివాస్,అంకిత సంస్థ ప్రతినిధులు అనంత్, ప్రశాంత్, సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు సముదాయంలో యోగా దినోత్సవం



**మిర్యాలగూడ నవభూమి జూన్ 21:-** మిర్యాలగూడ పట్టణంలోని కోర్టు సముదాయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం నిర్వహించారు. యోగాలో ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, బార్ అసోసియేషన్ కార్యదర్శి భూపతిరెడ్డి, న్యాయవాదులు కొంక వెంకన్న, భవాని, ప్రభాకర్, ఉమా శంకర్, కర్ణం లింగయ్య, కుమార్ రెడ్డి, స్వరాజ్యం ఇబ్రహీం, శ్రీనివాస్, ప్రసాద్, సైదా, శ్రీనివాస్, కోర్ట్ సిబ్బంది యోగ గురువులు రంగా సిద్దయ్య, అంజమ్మ పాల్గొన్నారు

## తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ విగ్రహ ఆవిష్కరణ





**మహబూబాబాద్ టౌన్, జూన్ 21, నవభూమి ప్రతినిధి:** కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ సారథి, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని స్థానిక బస్టాండ్ సమీపంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కాళోజి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. వెంకట రెడ్డి అధ్యక్షత వహించగా, గౌరవాధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ %-% తెలంగాణ ఉద్యమ భావజాలానికి జీవం పోసిన మహానుభావుడు జయశంకర్. ఆయన రచనలు ఉద్యమ తీవ్రతను గణనీయంగా పెంచాయి. స్వరాష్ట్రం వచ్చిన తర్వాత పాలకులు ఆయన సిద్ధాంతాలను విస్మరించినట్లు అనిపిస్తోందని వ్యాఖ్యానించారు. తెలంగాణ యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా స్వీకరించాలని ఆకాంక్షిస్తున్నాం. అందుకే ఈ ప్రాంతాన్ని జయశంకర్ జంక్షన్ గా నామకరణం చేస్తున్నాం. ప్రజలు ఇదే పేరుతో పిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ డా. పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ మార్నేని వెంకన్న, డా. నెహ్రూ, వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, సలహాదారులు మైస నాగయ్య, టీపీజేఏసీ నాయకుడు మైస శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ ఫరీద్, టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా అధ్యక్షులు బలాస్తీ బలాస్టి రమేష్, రాచకొండ ఉపేందర్, పీఆర్టీయూ నాయకుడు హల్యానాయక్, ఎంఆర్పీఎస్ నాయకుడు సోమారపు వీరస్వామి, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కూరాకుల భారతి, పిట్టల రాము, కోటా సుధాకర్, పెద్ది వెంకన్న, సైదులు రెడ్డి, నట్టె రవి, దుగ్గి గోపాల్, జానీ, వెంకట్ నాయక్, గోనే శ్యాంరావు, పెండ్లి అశోక్, వి. శ్రీనివాస్, మద్దెర్ల రాజన్న, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం



**పేరూరు జూన్ 21 నవభూమి :-** మండల కేంద్రంలో పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలతో యోగా నిర్వహించారు. హెచ్ఈవో వేణు మాట్లాడుతూ యోగా అంటే శ్వాస మీద ధ్యాస,యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని రోజుకు కనీసం ఒక 10 నిముషాలు యోగ చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని, ఒత్తిడిని జయించవచ్చని,అనుకున్నది సాధించవచ్చని ఆరోగ్యంగా జీవించగలుగుతామని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 18వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం

### హాజరైన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి,జూన్ 21 నవమిన్యూస్:-** కల్వకుర్తి పట్టణంలో 18వ వార్డు లో శాసనసభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డిసహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పాల్గొని భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ పసుల శ్రీధర్ రెడ్డి,గోరటి శ్రీనివాసు,చిన్న రాంరెడ్డి,బాలు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమాకాంత్ రెడ్డి మసూద్ జమ్ముల శ్రీకాంత్ పుస్తకాల రాహుల్ శివ ప్రసాద్ ఆంజనేయులు దున్న సురేష్ శేఖర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్మారంలో ఉచిత వైద్య శిబిరం

**వాజేడు జూన్ 10 నవభూమి :-** సుజనా వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని వర్షాకాలము మరియు వాతావరణ ప్రభావం వలన గ్రామాలలో వచ్చే వ్యాధులపై జాగ్రత్త వహించాలని అన్నారు పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ధర్మవరం ఉపకేంద్రం లోని ధర్మవరం గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారుఈ శిబిరం నందు 40 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స చేశారు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు తెలియజేశారు ఇంటింటికి వెళ్లి జ్వర పీడుతులు ఎవరైనా ఉన్నారా అని వివరాలు సేకరించి ఇంటి పరిసర ప్రాంతాల్లో నిల్వ నీరు ఉంటే వాటి వలన దోమలు తన సంతతిని ఉత్పత్తి చేసుకుంటాయని తెలియజేస్తూ ఆ నీటిని పారవేస్తూ ఆ నీటిలో ఆయిల్ బాలు వేస్తూ దోమలు పుట్టకుండా నివారణ చర్యలు పాటిస్తూ దోమలు కుట్టకుండా కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు మలేరియా డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు కాచి చల్లార్చిన నీళ్లు త్రాగవలెనని వేడి వేడి ఆహార పదార్థాలు మాత్రమే ప్రతిరోజు తీసుకోవాలని దోమతెరలు వాడాలని ఇంటికి తలుపులకు కిటికీ లకు దోమలు ఇంటి లోపలికి రాకుండా దోమల మెస్సులు వాడాలని తెలియజేశారుఈ కార్యక్రమంలో ధర్మవరం ఉపకేంద్రం ఏఎన్ఎం శ్రీదేవి శారద హెల్త్ అసిస్టెంట్ శ్రీను ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అటవీశాఖ అధికారులు నన్ను వేధిస్తున్నారు

**మామిడి కర్ర తీసుకెళ్తుండగా పట్టుకొన్నారు..చాలాన్ కట్టినా బండి ఇవ్వడం లేదు**

**లంచాలు స్వీకరించినా అకారణంగా వేధిస్తున్నారు..**

**ఆన్‌లైన్ ద్వారా లంచాలు ఇచ్చినట్లు ఆధారాలున్నాయి**

**దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు**

**దీనిపై అవినీతి నిరోధక శాఖకు ఫిర్యాదు చేస్తా**

**నేరేడుచర్లకు చెందిన మామిడికర్ర వ్యాపారి బ్రహ్మం**

**నేరేడుచర్ల-నవభూమిప్రతినిధి:** అన్నీ పద్ధతి ప్రకారమే మామిడి కర్రనుతీసుకెళ్తుండగా అటవీశాఖ అధికారులు అడ్డగించి,లారీని సీజ్ చేశారని, చాలాన్ కట్టినా, లంచాలు ఇచ్చినా బండిని విడుదల చేయడం లేదని నేరేడుచర్లకు చెందిన వ్యాపారి ఇంజమూరి బ్రహ్మం వాపోయారు. ఈ మేరకు అటవీశాఖ ముఖ్య అధికారి అరణ్యభవన్‌కు ఆయన ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో ఉన్న వివరాల ప్రకారం అయ్యా నా పేరు ఇంజమూరి బ్రహ్మంగారి చర్ల నేను మామిడి కర్ర కొడుతున్నాను. మామిడికాయ వ్యాపారిని నేను ఆన్లైన్లో అన్ని చెట్లకు చాలా కట్టుకొని మామిడి కర్రకు వస్తున్నాను. అయినను హుజూర్నగర్ రేంజ్ లో ఆనంద రెడ్డి శిక్షణ ఆఫీసర్ గోవర్ధన్ బీట్ ఆఫీసర్ నరసింహ నాపై కక్ష కట్టి మీరు మా ఆఫీసుల్ని చాలా కట్టాలి బయట కడితే మేము ఎక్స్పెక్టెడ్ చేయమని 17వ తారీఖున నా బండిని లారీని 8:30 9:00 ప్రాంతంలో అక్రమంగా డీఎఫ్ఓ తీసుకు రమ్మన్నారు. సూర్యాపేట డిఎఫ్ ఆఫీస్ కానీ మా డ్రైవర్‌ని దుర్భాషాలు బూతులు వచ్చినట్టు తిట్టి సెక్షన్ ఆఫీసర్ గోవర్ధన్ అతను బలవంతంగా బండి తీస్కపోయినారు ఇదేందయ్యా ఇదెక్కడి న్యాయం మేము అన్ని చెట్లకు చాలా కట్టుకున్నాం కదా ఆన్లైన్ చలానా కట్టమని సిఎఫ్ఓ నల్లగొండ యాదాద్రి శివాని డోగ్రా ఆన్లైన్ కట్టుకొని మీరు ఎన్టిపిసి లాగిన్ చేసుకొని మీరు ఎక్కడైనా తీసుకోవచ్చు అధికారం మీకు ఉంది ప్రజలకు ఇచ్చిన హక్కు అని అన్నారు నేను అదే ప్రకారం ఫాలో అయ్యాను ఆయనను నన్ను వదిలిపెట్టకుండా కక్షపూరితంగా నా బండిని మూడు రోజుల నుంచి ఆఫీసులో పెట్టుకొని ఏమి తేల్చకుండా ఇలా నన్ను చాలా ఇబ్బందులు పెడుతున్నారు నేను ఎవరికీ ఏం చెప్పుకోవాలి అర్థం కాక మీకు ఈ లెటర్ పంపిస్తున్నాను దయచేసి ఈ లెటర్ కి సంబంధించిన ఆధారాలు మొత్తం నేను రేంజర్ ఆనంద్ రెడ్డికి సిఎఫ్ఓకి డిఎఫ్ఓ గారికి గత ఆరు నెలల నుంచి కూడా నా పోరాటానికి వాళ్లు తీసుకున్న లంచాన్ని కూడా అన్ని ఆధారాలు వాళ్ళ దగ్గర ఇచ్చాను. ఆయన సిఎఫ్ఓ డిఎఫ్ఓ రేంజర్ మీద సెక్షన్ ఆఫీసర్ మీద ఎటువంటి యాక్షన్ తీసుకోవట్లేదు దయచేసి దీన్ని పరిశీలన చేయగలరు చేసి మాకు తగి న్యాయం చేయగలరు లేని పక్షంలో మేము ప్రెస్ మీట్ పెట్టి మాకు జరిగిన అన్యాయానికి ధర్నాలకు దిగుతామని మీకు వాపోతున్నాం దయచేసి మీరు నేను ఇచ్చిన ఈ వాగు మూలాన్ని ఆ సిఎఫ్ఓ గారిని డిఎఫ్ఓ గారికి ఇచ్చిన ఆధారాల్ని పరిశీలించి మాకు తగు న్యాయం చేయగలరని ఆయన కోరారు. అలాగే ఈ సమస్యను పరిష్కరించకపోతే అవినీతి నిరోధక శాఖను ఆశ్రయించి, ఆధారాలు సమర్పిస్తానని బ్రహ్మం స్పష్టం చేశారు. ఇప్పటికైనా తనకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రతిరోజూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం


**కాటారం డీఎస్పీ సూర్యనారాయణ**

**ఆదర్శలో అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**కాటారం,జూన్ 21 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాటారం డీఎస్పీ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు,యోగ సాధకులతో కలిసి యోగా ఆసనాలు, మెడిటేషన్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యోగా శరీరానికి ఆరోగ్యాన్ని, మనసుకు ప్రశాంతతను అందిస్తుందన్నారు. ప్రతిరోజూ యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా శారీరక మరియు మానసిక ధైర్యాన్ని పొందవచ్చన్నారు. ప్రతి ఒక్కరు యోగా ను తమ దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. విద్యార్థులు,యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో ముందు కెళ్లాలని అన్నారు. క్రమశిక్షణతో ఉంటూ ఎంచు కున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ యోగా ఆసనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు,ప్రిన్సిపాల్ కృషిత, నాయకులు,యోగ సాధకులు కుమార్,వనిత, రవీందర్ రావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్


**పాలకుర్తి నవభూమి జూన్ 21** నూతన మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ ను కలిసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,పాలకుర్తి నియోజక ˘వర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి శనివారం మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధిలో మానవ హక్కుల పరిరక్షణ, సమానత్వం, సంక్షేమానికి ఈ శాఖలు కీలకమని అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమం మరింత ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# నేనే రాజు నేనే మంత్రి

**మహబూబాబాద్ నవభూమి :-** కేసముద్రంలో నేనే రాజు నేనే మంత్రి నేను చెప్పిందే వేదం నేను చెప్పిందే సత్యం అంటున్న అభినవ శ్రీమంతుడు. భూకబ్జాలు, అక్రమ వ్యాపారాలు, రైతులకు వడ్డీ వ్యాపారులు చేస్తూ అంచలంచలుగా ఎదిగి నేడు ఓ కాంట్రాక్టర్ గా అవతారమెత్తి రాజకీయాన్ని శాసిస్తున్నాడు. పార్టీలతో సంబంధం లేకుండా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ జెండా కప్పుకొని పైసలు వెదజల్లి పదవులను అనుభవిస్తూ ఉన్నాడు. ఈయనతో కయ్యం పెట్టుకున్న వారి బ్రతుకులు చిద్రమైపోయాయి. ఇద్దరి చెంచా గాళ్లను పెట్టుకుని ఈయన కేసముద్రం మండలంలో ఎదురులేని దుర్మార్గుడిగా నియంతల ప్రజలను ముక్కు తిప్పలు పెడుతున్నాడు. అయ్యా నాకు ఈ కష్టం ఉందని ఎవరైనా తన వద్దకు వెళ్తే వారి అవసరాన్ని ఆసరాగా చేసుకుని దొరికిన కాడికి దండుకుంటాడు. కేసముద్రం మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఈ అభినవ శ్రీమంతుడి లీలలు అంతా ఇంతా కాదు. ఇలాంటి దుర్మార్గున్ని రాజకీయంగా ఆర్థికంగా వ్యాపార పరంగా భూస్థాపితం చేయాల్సిన





అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటి దుర్మార్గులను ఊరికించి కొట్టే సమయం ఆసన్నమైంది. శ్రీమంతుడి ఆకృత్యాలకు అంతే లేకుండా పోయింది. ఇతని కన్నుపడ్డ ఏ భూమి అయినా ఏ వ్యాపారమైన తన చెప్పు చేతల్లోకి తెచ్చుకోవడానికి ఎంతటి సాహసమైనా చేస్తాడు. ఈయన భూకబ్జాలకు ఎందరో నిరుపేదలు బలైన సందర్భాలు ఉన్నాయి. ఒకటా రెండా ఎన్నని చెప్పాలి ఇతను చేయనిదంటు లేదు. మండలంలో అట్టొచ్చిన వాటిని ఎలా మట్టు పెట్టాలి అనే ఆలోచనలో నిత్యం ఉంటాడు. ఇతని చెంచా గాళ్ల ద్వారా సమాచారం సేకరించి ఇతనికి ఎవరైనా ఎదురు తిరుగుతున్నారని తెలిసి వారి కుటుంబాన్ని రోడ్డున పడేసే వరకు నిద్రపోడు. ఇలాంటి వారా ప్రజలను పాలించేది.. నాయకుడు కాదు నరహంతకుడు.. ఇతనికి మేధావులు ప్రజలు రాజకీయ నాయకులు బుద్ధి చెప్పాల్సిన సమయం దగ్గరలోనే ఉంది. ఏ రాజకీయ పార్టీ కూడా ఇతనికి మద్దతు ఇవ్వద్దు.. ఇలాంటివారు మళ్లీ రాజకీయంలోకి అరంగేట్రం చేస్తే నిరుపేద ప్రజలకు అన్యాయం జరుగుతది... కావున ఓ మండల ప్రజలారా ఓ నాయకులారా ఓ పార్టీ పెద్దలారా ఇప్పటికైనా మేల్కొండి ఇలాంటి రాక్షసులను రాజకీయంలోకి రానివ్వకండి... అభినవ శ్రీమంతుడికి ఇల్లే ప్రపంచం చేసి తన శేష జీవితాన్ని తన ఇంట్లోనే గడిపే విధంగా చర్యలు తీసుకోవాలి.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

- **జిల్లాలోని పలు కార్యాలయాలు, పాఠశాలలో యోగాసనాలు**
- **ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస**
- **పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ**















**భూపాలపల్లి/మహాముత్తారం జూన్21 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పిరమిడ్ సొసైటీ అధ్యక్షులు గడ్డం రామకృష్ణ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పలు గ్రామాల పాఠశాలలో ఉచిత యోగ శిక్షణ ఇచ్చారు. మహాముత్తారంలోని దొబ్బలపాడు ఆదర్శ పాఠశాల విద్యార్థులకు మరియు కస్తూరిబా గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులకు ధ్యానం మరియు యోగా శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా భూపాలపల్లి పట్టణంలోని బిట్స్ స్కూల్లో విద్యార్థులకు ధ్యానం యోగ పట్ల అవగాహన కల్పించారు. భూపాలపల్లి సింగరేణి ఏరియా వర్క్ షాప్ మరియు కేటీకే సిక్స్ ఇంక్లైన్ గనిలో కార్మిక సోదరులకు ధ్యానం యోగ నేర్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యోగం అనగా కలయిక అని మనసు, శరీరం, ఆత్మ మూడింటిని కలిపేదే యోగమని అన్నారు. మనిషి ప్రాపంచిక మాయలో పడి దేహానికి ఇచ్చిన ప్రాముఖ్యత ఆత్మకు ఇవ్వడం లేదన్నారు. భూమ్మీద పుట్టిన ప్రతి మనిషికి సాధన అవసరమని అందుకే ప్రపంచవ్యాప్తంగా సంవత్సరానికి ఒక రోజు యోగా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ప్రతి మనిషి ఉదయం సాయంత్రం యోగా ధ్యానం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని తెలిపారు. యోగా మరియు ధ్యానం అనేది మనిషిని చంచల స్థితి నుంచి నిచ్చల స్థితిలోకి నిశ్చల స్థితి నుండి నిర్మల స్థితిలోకి నిర్మల స్థితి నుండి శూన్యస్థితిలోకి తీసుకువస్తుందన్నారు. ధ్యానం ద్వారా మానసిక ఒత్తిడి దూరం అవ్వడం అనేది సహజమైన విషయమని తనను తాను తెలుసుకోవడం కోసం ప్రయత్నించడం గొప్ప విషయం అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అన్ని మండలాల్లో గ్రామాల్లో ఇప్పటికే ధ్యానం యోగ పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇంకా ధ్యానం యోగ ఎక్కడైతే లేదో అక్కడ పూర్తిస్థాయిలో మా పిరమిడ్ మాస్టర్ల సహకారంతో ప్రతి గ్రామంలో గడపగడపకు ధ్యానం అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్లు, ఉపాధ్యాయులు, పిరమిడ్ మాస్టర్లు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలన స్వర్ణ యుగం

- **న్యూ ఇండియాకు మోడీ ప్రభుత్వం పునాది**
- **బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**
- **ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి**

**కల్వకుర్తి,జూన్ 21,నవభూమిన్యూస్:-** ఈ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి కార్యాశాల కార్యక్రమం శుక్రవారం నాడు ఊర్కొండ మండలం మాదారం గ్రామంలో మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో వికాసిత్ భారత్ సంకల్ప సభను నిర్వహించడం ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన గత 11 ఏళ్లలో అన్ని రంగాల్లో అగ్రగామిగా దూసుకుపోతోందని కేవలం 11 ఏండ్లలో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి విశేష కృషి వలన జిడిపిలో నాలుగో స్థానానికి ఎదగడమే కాకుండా దేశంలోని 27 కోట్ల మంది పేద ప్రజలను పేదరికం నుంచి దూరం చేసి మధ్యతరగతి ప్రజలుగా మార్చిన గొప్ప నాయకుడు మన నరేంద్ర మోడీ అన్నారు. అంతేకాకుండా ప్రపంచ దేశాలను ఉక్కిరిబిక్కిరి చేసిన కరోనా రోగానికి వ్యాక్సిన్ అందించి ప్రపంచాన్ని కాపాడిన గొప్ప నాయకుడని అన్నారు. పెహల్గాం తీవ్రవాద దాడిలో పాల్గొన్న ముష్కర మూకలకు,తీవ్రవాద అనుకూల పాకిస్తాన్ కు సరైన బుద్ధిచెప్పి ప్రపంచానికి భారతదేశ యుద్ధ శక్తిని తెలియజేశారని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టే ప్రయత్నంలో ముందుకు సాగుతున్నారని అన్నారు. కుల మతాలకతీతంగా తీసుకు వచ్చిన ఎన్నో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, జిల్లా కౌన్సిల్ నెంబర్ లక్ష్మారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తిరుపతి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్,ఊర్కొండ మండల మాజీ అధ్యక్షులు ఆంజనేయులు, మండల ఉపాధికారులు పరశు రాములు,బ్రహ్మచారి, వెంకటేష్, శివుడు , రవీందర్ శ్రీనివాస్, వెంకటాచారి, అఖిల్ గౌడ్, విజయ్ యాదవ్, బండి మల్లేష్, జై గణేష్, మండల మొత్తం మోర్చాల అధ్యక్షులు సునీత, రాములు, పూర్ణాదీప్, బుచ్చయ్య, వెంకట్ రెడ్డి, కిరణ్ నాయక్, సందీప్, కుమార్, కళ్యాణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.





# టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో గుండెపాక సైదులు 8వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**మహబూబాబాద్ టౌన్ జూన్ 21, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో ప్రముఖ సీనియర్ ఉపాధ్యాయుడు, సంఘ కార్యకర్త గుండెపాక సైదులు 8వ వర్ధంతి కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు శ్రద్ధాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మండల శాఖ అధ్యక్షుడు ఘనపురం బిక్షపతి అధ్యక్షత వహించగా, జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుండెపాక సైదులు తన 35 సంవత్సరాల ఉపాధ్యాయ జీవితం మొత్తాన్ని నిబద్ధత, క్రమశిక్షణతో గడిపారని, విద్యార్థుల పట్ల అపారమైన ప్రేమతో బోధించి, వారి జీవితాలను ఉత్తమ దిశగా తీసుకువెళ్లే బంగారు బాటలు వేసిన మహనీయ ఉపాధ్యాయుడిగా నిలిచారని, టీపీటీఎఫ్‌లో క్రియాశీల పాత్ర పోషిస్తూ, అనేక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని సంఘ అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమానికి ఆయన అందించిన సేవలు అపూర్వమైనవిగా చరిత్రలో నిలిచిపోతాయని, ఆయన జీవితం యువ ఉపాధ్యాయులకు మార్గదర్శిగా నిలవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు చీకటి ఉపేందర్, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్, బి.అంజయ్య, మండల ప్రధాన కార్యదర్శులు సారెడ్డి రామలింగారెడ్డి (మహబూబాబాద్), సజ్జనము విద్యాసాగర్ (సీరోలు), కె.వెంకటేశ్వర్లు (చిన్నగూడూరు), జిల్లా కౌన్సిలర్ చిందం శ్రీనివాస్, కార్యదర్శి సోమ రవి, సీనియర్ కార్యకర్తలు ఎం.సదయ్య, కోడెం శ్రీనివాస్, భూక్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలి

**ఆర్డీవోకు వినతిపత్రం అందించిన కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజ బాబీదేవ్**



**కల్వకుర్తి,జూన్ 21,నవభూమిన్యూస్:-**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇస్తున్నటువంటి రేషన్ బియ్యాన్ని మూడు నెలలకు సరిపడా ఒకేసారి ఇస్తున్న తరుణంలో దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించని చందంగా కొంతమంది రేషన్ డీలర్ల తీరు ఉందని కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజ్ బాబీ దేవ్ఎద్దేవాచేశారు. సమయపాలన పాటించకుండా ప్రజలను ఇబ్బందిలకు గురిచేస్తున్నారని,లబ్ధిదారులను మళ్లీమళ్లీ తిప్పుకుంటున్నారని తెలిపారు. రేషన్ డీలర్లు సమయపాలన పాటించే విధంగా చూడాలని కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి ఆర్డీవో శ్రీను కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ బియ్యం ఇచ్చినప్పుడు లబ్ధిదారులకు రసీదులు ఇవ్వట్లేదని మీడియాకు తెలిపారు. చివరి లబ్ధిదారుడు వరకు రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని దానికోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ప్రతిరేషన్ షాప్ లో బియ్యం అందుబాటులో ఉంచాలని ప్రతి రేషన్ షాపు వద్ద ప్రధానమంత్రిఫోటో కనపడేలా పెట్టాలని బియ్యం తూకంలో అవకతవకలు జరగకుండా చూడాలని ఈనెల 30వ తేదీ చివరి రోజు కాబట్టి ఆ రోజు పూర్తిగా తెరిచి ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్ రెడ్డి బోడ నరసింహ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్ రూరల్ మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ సీనియర్ నాయకులు కుడుముల రాంరెడ్డి కృష్ణ బాలరాజ్ గౌడ్ పట్టణ ఉపాధ్యక్షులు అభిగౌడ్ కొల్లూరి శ్రీధర్ పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ కార్యదర్శి తగుళ్ల వెంకటేష్ యాదవ్ బూత్ అధ్యక్షులు రాఘవేందర్ సాగర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపితఆచార్య జయశంకర్ సార్‌కు ఘన నివాళులు

**కల్వకుర్తి-నవభూమి:** కల్వకుర్తి పట్టణంలోని వై ఆర్ ఎం డిగ్రీ కళాశాలలో తెలంగాణ జాతిపిత, తెలంగాణ మార్గదర్శకుడు ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సదానందం గౌడు సార్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త,తరాల తెలంగాణ ఉద్యమానికి మూల విరాట్,తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన తెలంగాణ జాతి గర్వించే గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని పేర్కొన్నారు. 1952 ముల్కీ ఉద్యమంలో ,1969 తెలంగాణ విద్యార్థి ఉద్యమంలో,2009 మలిదశ తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ సార్ యొక్క పాత్ర ,దిశ నిర్దేశం తెలంగాణ సమాజం మర్చిపోలేనిదన్నారు. భారతదేశంలో 37 రాజకీయ పార్టీలను తెలంగాణ రాష్ట్రం కోసము ఏకం చేసిన మహనీయుడు జయశంకర్ సార్ అని సదానంద గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు యాదయ్య,బాల్ రాజ్,రామకృష్ణ,శ్రీనివాస్,ఇదమయ్య, వెంకటయ్య,శరత్, అమీర్,అధ్యాపకులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 | హైదరాబాద్
ఆదివారం
22, జూన్,2025

## మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండాకు భూమి పూజ



**కాటారం, జూన్ 21 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రం లోని ప్రధాన కూడలిలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కోసం నూతనంగా గద్దెను నిర్మించడానికి భూపాలపల్లి ఇన్చార్జి రుద్రారపు రామచంద్రం చేతుల మీదుగా భూమి పూజ చేశారు.మండల కేంద్రంలో జూలై 7వ తేదీన ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవాలని సామాజిక న్యాయం సాధించిన మందకృష్ణ మాదిగ ఆశయాలను నెరవేర్చడానికి మండలంలోని ఎమ్మార్పీఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.కాటారంలో ప్రతి గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి అధ్యక్షతన భూమి పూజ చేయగా చిరంజీవి టెంకాయ కొట్టి గద్దె నిర్మానం కోసం తన వంతుగా అతి త్వరలోనే నిర్మాణం చేసి మందకృష్ణ మాదిగ ఆశయాలు కొనసాగిస్తామని అన్నాడు. జూలై 7వ తేదీన అన్ని వర్గాల ప్రజలతో ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.భూమి పూజ కార్య క్రమంలో మండల ఉపాధ్యక్షులు చీపెల్లి చిన్ని, సంతోష్, దేవేందర్, మహదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంకొండ సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## యోగ చేయండి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండండి





**భూపాలపల్లి/మహాముత్తారం జూన్21 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా సింగరేణి క్యాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో యోగ ట్రైనర్ భాగం సీతామహాలక్ష్మి ఏరియా హాస్పిటల్ లో ఉచిత యోగ శిక్షణ ఇచ్చారు. యోగ ఒక ధరిత్రి కోసం, ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం అనే నినాదంతో భూమి మీద ఉన్న ప్రతి మనిషి యోగ ధ్యానం చేయాలన్నారు. తేదీ: 16 నుండి 21వ వరకు ఆమె ఏరియా హాస్పిటల్ లో డాక్టర్లకు సిబ్బందికి యోగ ధ్యానం నేర్పించారు. ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండడానికి యోగా ధ్యానం తప్పనిసరిగా చేయాలని సీతామహాలక్ష్మి ఆకాంక్షించారు.

## ఘనంగా జయశంకర్ వర్ధంతి



**రామకృష్ణాపూర్-నవభూమి** పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్ మాట్లాడుతూ జయశంకర్ సార్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం కార్యచరణలు చేపడుతూ తెలంగాణ మేధావులకు,విద్యావంతులకు ,యువకులకు, సబ్బండ వర్గాలకు ప్రత్యేక తెలంగాణను సాధించుకుంటే తెలంగాణ ప్రజలకు కలిగే మేలు గురించి వివరిస్తూ ప్రత్యేక తెలంగాణ నా ధ్యేయమంటూ తన చివరి శ్వాస వరకు పాటుపడ్డారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్, పోగుల మల్లయ్య,రేవెల్లి ఓదెలు,జిలకర మహేష్,అనిల్ రావు, అలుగుల సత్తయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కన బోయిన కుమార్ ,జంజుపల్లి శశి,నందిపేట సదానందం, మీనయ్య, యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్, గాజుల చంద్రకిరణ్ గోన రాజేందర్, దేవి సాయి కృష్ణ, కలీం, దినేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల, తూముకుంట గ్రామాలలో ఎస్సై కె.రాణి ఆధ్వర్యంలో పోలీసు కవాతు ర్యాలీ



**వీపనగండ్ల, జూన్ 22 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు పరిధిలోని తూముకుంట గ్రామాలలో స్థానిక ఎస్సై కె.రాణి ఆధ్వర్యంలో కేంద్ర రక్షణబలగాలు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాణి మాట్లాడుతూ,,, ప్రజలకు రక్షణ ఇవ్వడానికి మేమున్నామని తెలియజేయడానికి ఈ కవాతు నిర్వహిస్తున్నామని అన్నారు. వీధుల వెంట తిరుగుతూ కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు.

## కస్తూర్బా గాంధి గురుకుల పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు

**కాటారం, జూన్ 21 నవభూమి ప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం రోజున కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల లో పిఇటి రాజేశ్వరి విద్యార్థినీ లు మరియు ఉపాధ్యాయినీల చేత యోగాసనాలు,సూర్య నమస్కారాలు,ధ్యానం చేయించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చల్ల సునీత మాట్లాడుతూ యోగా వలన మానసిక ఆరోగ్యం శారీరక దృఢత్వం పెంపొందుతాయని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీత,విజయ,సరిత, అరుణ,రాజేశ్వరి,సుజాత,శిరీష,మణిమాల, రాజమణి,స్వప్న,కవిత,శ్రీలత, నళిని,రాజమణి,శ్రావ్య,లక్ష్మి,విద్యార్థినీలు పాల్గొన్నారు.



### బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా

# అంతర్జాతీయ యోగా దినోత్సవం

- **శరీరాన్ని ఆరోగ్యంగా మనసును ప్రశాంతంగా ఉంచే శక్తివంతమైన సాధనమే యోగా**
- **బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్**





**పాలకుర్తి నవభూమి జూన్ 21** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షులు మారం రవి కుమార్ ఆధ్వర్యంలో ప్రముఖ యోగా గురువు పెండ్లి రాజు చే అంతర్జాతీయ యోగా దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ..భారతీయ ఆధ్యాత్మిక కళా యోగా నేడు విశ్వవ్యాప్తంగా మన్ననలు పొందడం మనందరికీ గర్వకారణం అని, శరీరాన్ని ఆరోగ్యంగా మనసును ప్రశాంతంగా ఉంచే శక్తివంతమైన సాధనమే యోగా అని,ప్రతి ఒక్కరు యోగా చేయాలని దీనితో మానసిక శారీరక ఉపశమనం పొందవచ్చనీ సూచించారు.యోగా చేయడానికి చిన్న పెద్ద అనే వయసు తేడా లేదని ప్రతి ఒక్కరు తమ జీవితంలో దీని భాగం చేసుకోవాలనే ఉద్దేశ్యం తో వివేకానందుడు కలలు కన్న ఇనుప కండరాలు,ఉక్కు నరాలు,దృఢ సంకల్పం ఉన్న యువకుల వల్ల దేశం అభివృద్ధి సాధ్యమనే సంకల్ప దీక్ష తో ప్రధాని నరేంద్ర మోడి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవము పకటించేందుకు కృషి చేసినందుకు సదా రుణ పడి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ , దుంపల సంపత్ ,పట్టణ అధక్ష్యులు పబ్బా , సంతోష్,పూజారి మహేష్, బోనగిరి శ్రీనివాస్, మచ్చ సునీల్,నునావత్ శంకర్, సుధ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ రాపాక విజయ్ కుమార్,సిద్దార్థ హైస్కూల్ కరెస్పాండెంట్ జెక్కుల రవీందర్,ప్రగతి విద్యాలయం ఉపాధ్యాయలు ,విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు,చిలకమరి సోమేశ్వర్, సోమనారాయణ, ఇమ్మడి దామోదర్ ,సోమేశ్వర్, సోమ అశోక్,రాపోలు గట్టయ్య,విరలక్ష్మి మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులర్పించిన

### మాజీ ఎమ్మెల్యే తిప్పన, బిఆర్ఎస్ నాయకులు



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 21:-** తెలంగాణ సిద్ధాంత కర్త, మలిదశ రాష్ట్ర సాధన ఉద్యమ రూపశిల్పి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శనివారం మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహరెడ్డి నివాళులర్పించారు.మిర్యాలగూడ పట్టణ రెడ్డి కాలనీ బిఆర్ఎస్ కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలు ఉంచి నివాళులు అర్పించిన మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ 4 కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష కొరకు పోరాడిన గొప్ప ఉద్యమకారుడు, సిద్ధాంతకర్త, కెసిఆర్ హయములో చాలా శీఘ్రముగా అభివృద్ధి చెందుతుందని విద్యా, వైద్యం ప్రజలకు ఉచితంగా ఇవ్వాలని, చెరువులను పునరుద్ధరణ చేసి పల్లెలను పచ్చని పంట పొలాలతో సశ్యశ్యామలం చేయాలని ఆకాంక్షించి తెలంగాణ సాధనలో, తెలంగాణ సాధన కొరకు ఉద్యమించిన ఉద్యమ కెరటం, ఉద్యమ స్ఫూర్తిని నింపిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఘన నివాళులర్పిస్తున్నామన్నారు.తెలంగాణ సంపూర్ణ అభివృద్ధిలో బాగస్వాములం అవుతామని, స్ఫూర్తిని గుండెలో ఫదిలంగా నిలుపుకుంటామన్నారు.పిడికిలెత్తి జయశంకర్ జోహార్పించారు కార్యక్రమములో ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జునచారి, ఎండి. ఇలియాస్ ఖాన్, ఎండి. మాజీద్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఐల వెంకన్న, సాదినేని శ్రీనివాసరావు, గుడిసె దుర్గాప్రసాద్, నల్లగంతుల నాగభూషణం, ఎండి.షోయబ్ ఖాన్, జక్క నాగేశ్వరరావు, గంటా శ్రావణ్ రెడ్డి, పందిరి వేణు, గంగుల బిక్షం, చందు యాదవ్, పరిమి రామవతారం, ఆంజనేయులు, డొనేటి సైదులు, ఎలగుబెల్లి నాగరాజు, అశోక్ రెడ్డి, చదుర్ల శ్రీనివాస్, కనకయ్య, అరుణ్ కుమార్, సంతోష్ రెడ్డి,ఎస్టీ,నేరెళ్ళ శివ, కొర్రపిడత లింగరాజు, షేక్ ఫయాజ్, కంపసాటి మధుసూదన్, దుర్గయ్య, ధనావత్ శంకర్ నాయక్, మద్దెల విక్టర్, సైదానాయక్, బాణవత్ సైదానాయక్, నెహ్రూనాయక్, ఎంపీటీసీ వీ.టి, మాలోత్ రవీందర్ నాయక్, ఎలకని రమణ, సూర్యానాయక్, రమావత్ మధు నాయక్ పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

- **బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న మోతి ధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ సభ్యులు**







**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 21** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శనివారం బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సీతా భాస్కర్ ఆధ్వర్యంలో నేతన్న విగ్రహం నుండి గాంధీ వరకు యోగపై అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో యోగ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ప్రభాకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా యోగా శిక్షకురాలు కొయ్యడ సంధ్య ఆధ్వర్యంలో యోగ పై అవగాహన కల్పించడంతోపాటు యోగాసనాలను విద్యార్థులు, అధికారులతో కలిసి నిర్వహించారు .అనంతరం 2025లో మండల వ్యాప్తంగా 10 పరీక్షల్లో స్కూల్ ఫస్ట్ వచ్చిన విద్యార్థులతో పాటు మండల టాపర్ కి శాలువాలతో సన్మానం చేసి షీల్డ్ అందించారు. సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ మాట్లాడుతూ యోగాతోనే పూర్తి సంపూర్ణ ఆరోగ్యమని ఆయన తెలిపారు ప్రతినిత్యం యోగా చేయడంతో ఎన్నో రకాల వ్యాధుల నెదురుకోవడంతోపాటు శారీరకం మానసిక దృఢత్వాన్ని పొందుతారని ఇది జీవితంలో ఒక భాగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి యాదయ్య తోపాటు మాజీ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి యాదవ్, యోగ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చింతల రామకృష్ణ , విడం రామనాథం, ప్రధాన కార్యదర్శి చింతకింది కిరణ్, సహాయ కార్యదర్శి కేమ విష్ణుమూర్తి, సీత కృష్ణ, కోశాధికారి కొండమడుగు మల్లేష్, ఆ కోశాధికారి కడివేర చంద్రశేఖర్,గౌరవ సలహాదారులు ఈపూరు ముత్యాలు సంఘం చంద్రయ్య ,ముసునూరి యాదగిరి , వనం వెంకటేష్, కార్యనిర్వాక కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, ప్రచార కార్యదర్శి దోర్నాల బాలరత్నం, సహాయ ప్రచార కార్యదర్శ కొయ్యడ లింగస్వామి, సభ్యులు సిరిమల్లె పరమేష్, విడం విష్ణు, కటిక ఐలయ్య, శాపకా స్కైలాబ్, కొంగరి ప్రకాష్, గోషిక విష్ణు, దోరణాల బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్స్ సహకారంతో

# 99 రోజు భోజనం అందించిన ఎమ్మెల్సీ శంకర్



**మిర్యాలగూడ నవభూమి జూన్ 21:**పట్టణంలోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్న విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మధ్యాహ్నం భోజనం 99వరోజు శనివారం ప్రారంభించి మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ పరిసర గ్రామాల నుండి విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవడం చాలా సంతోషమన్నారు. భోజనం అందిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ, రైస్ మిల్లర్స్ సేవలు అభినందనీయమన్నారు విద్యార్థిని విద్యార్థులు పోటీ పరీక్షలకు ప్రిపేరయి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యనగండ్ల లింగయ్య, ట్రెజరర్ బియం.నాయుడు, సీనియర్ లయన్ లీడర్స్ ఏచూరి మురహరి, భాగ్యలక్ష్మి, క్యామా వెంకటేశం, కర్ర రాంరెడ్డి, సామా శ్రీనివాస్, మిట్టపల్లి విజయ్ భాస్కర్, శంకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మరియు లయన్స్ సభ్యులు, గ్రంథాలయ సిబ్బంది, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎత్తం చిట్టెమ్మ





**వీపనగండ్ల జూన్ 22 నవభూమి** వీపనగండ్ల మండల మహిళా సమైక్య నూతన కార్యవర్గాన్ని అడిషనల్ డి ఆర్ డి ఓ బాషా నాయక్ అధ్యక్షతన శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మహిళా సమైక్య ఏపిఎం బుచ్చన్న తెలిపారు. మహిళా సమైక్య మండల అధ్యక్షురాలుగా ఎత్తం చిట్టెమ్మ( వీపనగండ్ల) కార్యదర్శిగా శివలీల (గోపాల్ దిన్నే) కోశాధికారిగా దేవరపాగ లక్ష్మి( బొల్లారం) ఉపాధ్యక్షురాలుగా శంకరమ్మ (వల్లభాపురం) సహాయ కార్యదర్శిగా లక్ష్మీ (సంగినేనిపల్లి)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి అడిషనల్ డి ఆర్ డి ఓ భాష నాయక్ మాట్లాడుతూ,,, నూతనంగా ఎన్నికైనటువంటి అధ్యక్ష కార్యదర్శులు మహిళా సమైక్య అభివృద్ధి కోసం తమ సమయానికి కేటాయించి అందరి సభ్యులను సమాన దృష్టితో చూస్తూ గతంలో పనిచేసినటువంటి కార్యవర్గం స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం నుండి మహిళా సంఘాలకు మహిళా శక్తి ద్వారా అందే సంక్షేమ, జీవనోపాధి కార్యక్రమాలు మహిళా సంఘ సభ్యుల వరకు చేరేటట్లు పని చేయాలని కోరారు.అధ్యక్షురాలుగా ఎన్నికైన ఎత్తం చిట్టెమ్మ మాట్లాడుతూ,,, సంఘాలు ఆర్థిక అభివృద్ధి చెందే దిశగా కృషి చేస్తానని, మహిళా సంఘాల్లోని సభ్యులకు స్వయం ఉపాధి కోసం బ్యాంకులు రుణాలు అందించి తోడ్పాటు అందించాలని, మహిళా సంఘాల్లోని సభ్యులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని సకాలంలో బ్యాంకులకు రుణాలు చెల్లించాలని కోరారు. సమావేశంలో జిల్లా ఐబి ఏపిఎం చైతన్య వీపనగండ్ల మండల మహిళా సమాఖ్య ఏపిఎం బుచ్చన్న ,సీసీలు మాధవస్వామి వీరయ్య, అకౌంటెంట్ శ్రీలత ,కంప్యూటర్ ఆపరేటర్ విజయకుమార్, ప్రవీణ్, మండల పరిధిలోని గ్రామాల మహిళా సమైక్య అధ్యక్షులు పాల్గొన్నారు.

## అంతా మా ఇష్టం ఎవర్రా ఆపేది

**పట్టపగలు అక్రమ ఇసుక బకాసురుల బరితెగింపు**

**రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమే అంటున్న స్థానికులు**

**కన్నెత్తి చూడని రెవెన్యూ శాఖ అధికారులు**






**పరిగి,జూన్ 21 (నవభూమి)** పట్టపగలు అక్రమ ఇసుక బకాసురులు బరి తెగిస్తున్నారు. పట్టపగలు రోజుకి 10 నుంచి 15 ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. డంపులుగా ఇసుకను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.వికారాబాద్ జిల్లా,దోమ మండల రెవెన్యూ ఆఫీసుకు కూత వేటు దూరంలో ఉదన్ రావు పల్లి గ్రామంనికి అనుసంధానమైన వాగులో నుంచి పదుల కొద్ది ఇసుకను డంపులుగా ఏర్పటు చేసుకొని ఒక్కొక్క ట్రాక్టర్ 4000 నుంచి 5000 వరకు సంపాదిస్తున్నారు.ఇంత జరుగుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు.అక్రమ ఇసుకను అరికట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం వెనక అంతర్యమేమీ అని జోరుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఓ పక్క ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసి కేసులు చేయాలని చెప్తున్నా మరోపక్క అవన్నీ ఏమి పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని అక్కడక్కడ గుసగుసలు వినబడుతున్నాయి. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా తరలిస్తున్న ఇసుక దందా లపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.దోమ మండల తహసిల్దార్ వివరణ :మేము ఎవరికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని దోమ మండల తహసిల్దార్ గోవిందమ్మ తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**రామకృష్ణాపూర్-నవభూమి** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పట్టణ బిజెపి అధ్యక్షులు ఠాకూర్ ధన్ సింగ్ ఆధ్వర్యంలో ఠాగూర్ స్టేడియంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ అనేది ఒక ప్రాచీన భారతీయ సంప్రదాయం,ఇది శారీరక మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, పట్టణ ఎస్ఐ రాజశేఖర్, బంగారి వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి కలదర్ రెడ్డి, తోట పద్మ , కట్ట ఈశ్వర చారి,కళ్యాణపు రమేష్,పోషం చంద్రమౌళి, బద్రి సతీష్,లక్ష్మన్ వేముల ప్రసాద్, సీనియర్ యోగ నేదూరి ఐలయ్య, తిరుపతిరెడ్డి, నూనె శ్రీనివాస్, రాజేశం పాల్గొన్నారు.





# ప్రతిరోజూ ప్రాణాయామం,యోగా,ద్యానం చేయాలి

**కాటారం, జూన్ 21 నవభూమి ప్రతినిధి:** ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా కాటారం మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కాటారం మండల కేంద్రంలో యోగాసనాలు వేసి ద్యానం చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి,సీనియర్ బీజేపీ నాయకులు దుర్గం తిరుపతి మాట్లాడుతూ ప్రజలందరూ నిత్యం యోగ చేయాలని యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం వల్ల సరైన జీవితాన్ని జీవించవచ్చని అన్నారు. ప్రతిరోజు ప్రాణాయామం యోగాసనాలు ధ్యానం ఈ మూడు చేయాలని అన్నారు యోగ చేయడం వల్ల ఆరోగ్యవంతులు అవుతారని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. ఆధ్యాత్మిక జ్ఞానం కన్నా మించిన సంపద లేదని అన్నారు ఎంతో మంది ఋషులు యోగాను కనిపెట్టి మనకు అందించారని అన్నారు.కాల క్రమేణా ప్రజలు మర్చి పోతున్న తరుణంలో మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలకు తెలియజేసి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా చేయడం జరిగిందని అన్నాడు.ప్రజలందరూ ప్రతినిత్యం యోగా చేసి భావితరాల పిల్లలకు యోగాను అలవాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బొమ్మన భాస్కర్ రెడ్డి,దుర్గం తిరుపతి,బండం మల్లారెడ్డి,జిల్లాల శ్రీశైలం యాదవ్,బొంతల రవి,సదానందం,డోలి అర్జయ్య, చీర్ల అశోక్ రెడ్డి,చీర్ల బాపురెడ్డి గండు మల్లారెడ్డి తిరుపతి రెడ్డి,మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లా మెడికల్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక




**కాటారం, జూన్ 21 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా భూపాలపల్లి కెమిస్ట్ %డ%డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు శనివారం రోజున చెల్పూరు లో నిర్వహించారు.ఈ ఎన్నికలలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడుగా వంగర శ్రీనివాస్ (భూపాలపల్లి), జనరల్ సెక్రటరీగా పీచర రామకృష్ణ రావు (గారెపెల్లి),కోశాధికారిగా బండారి రమేష్ (భూపాలపల్లి) 2025 నుండి 2028 వరకు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికలకు ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్,వరంగల్ జిల్లా అధ్యక్షులు ఏ.మృత్యంజయరెడ్డి,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఏం.వినోద్,ఎన్నికల పరిశీలకులగా తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజషన్ సెక్రటరీ కె .రాజేందర్ మరియు అన్ని మండలాలకు సంబంధించిన మెడికల్ షాప్ యజమానుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు.

## కంపాసాగర్ కెజిబివి విద్యార్థినుల సమస్యలు అడిగి తెలుసుకున్న సీడీపీఓ చంద్రకళ



**మిర్యాలగూడ నవభూమి జూన్ 21:-** దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో త్రిపురారం మండలం కంపసాగర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సమస్యలను సీడీపీఓ చంద్రకళ అడిగి తెలుసుకున్నారు. శనివారం కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమంలో బాగంగా పిఒ చంద్రకళ మాట్లాడుతూ కిశోర బాలికలకు పోషకాహారం, వ్యక్తి గత పరిశుభ్రత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాల గురించి చైల్డ్ హెల్ప్ లైన్ గురించి వివరించారు. బాలికలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్వైజర్లు జి.మల్లిశ్వరి, విజయలక్ష్మి, ఎంఇఓ రవినాయక్, కెజిబివి ఎస్ఒ విజయలక్ష్మి, ఎమ్ఎల్ హెచ్ పి.భవాని, హెల్త్ సూపర్ వైజర్ కమలమ్మ, ఎఎన్ఎం లీలావతి,కెజిబివి స్టాఫ్,కిశోర్ బాలికలు పాల్గొన్నారు.

## ఘనంగా మండల కేంద్రంలో అంతర్జాతీయ ప్రపంచ యోగ దినోత్సవం

**వీపనగండ్ల జూన్ 21 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిపారు. మండల పరిధిలో ఆయా గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ హాస్పిటల్లో సిబ్బందితో కలిసి డాక్టర్లు యోగ లో పాల్గొన్నారు. అలాగే ఆయా గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో యోగ నిర్వహిస్తూ పలు సూచనలు సలహాలు విద్యార్థులకు వివరించారు. అలాగే 2015 జూన్ 21 నుండి ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న అంతర్జాతీయ యోగ దినోత్సవం జరుపుకుంటున్నారు. యోగతో ఆరోగ్యకరమైన శరీరం మనశ్శాంతి ఆత్మశాంతి ఈ జీవనతలను మార్చగలిగే శక్తివంతమైన అభ్యాసం కేవలం యోగతో శరీరంలో ఆరోగ్య సమస్యలను సంపద అనే నాడిని శక్తిని ఇస్తుంది. అలాగే తుంకుంట జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులతో యోగా చెప్పిస్తున్న ఉపాధ్యాయులు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది. ఆయా పాఠశాల ఉపాధ్యాయ్నులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







## చలో పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ధర్నాను జయప్రదం చేయండి

### జీపీ ఉద్యోగ కార్మికుల యూనియన్ రాష్ట్ర నాయకులు

#### రాపర్తి రాజు





**పాలకుర్తి నవభూమి జూన్ 21** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) పిలుపుమేరకు ఈనెల 27న హైదరాబాద్ పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగేధర్నా ను జయప్రదం చేయాలని, తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు గ్రామపంచాయతీ కార్మికులకు పిలుపునిచ్చారు.జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో శనివారం పాలకుర్తి,కొడకండ్ల మండలాల గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం కుక్కల సోమన్న అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ..గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత రెండు నెలలు నుండి ఆగిపోయిన వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని అన్నారు.ఆన్లైన్ లో నమోదు గాని గ్రామపంచాయతీ కార్మికుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేసి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని అన్నారు జీవో నెంబర్ 51 సవరించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటసఇవ్వాలని కోరారు.ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని 15 లక్షలకు అమలు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఈనెల 27వ తేదీన చలో పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, జిపి యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న, వివిధ మండలాల నాయకులు పరంజ్యోతి, యాకన్న, కిష్టయ్య, యాదగిరి, రాజు, ఇరుగు నరసింహా, సుశీల, లక్ష్మి, యాకమ్మ, అరుణ, మల్లమ్మ, సోమ నరసమ్మ, రవి, సోమయ్య,కుమార్ పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఆరోగ్యం,, మంత్రి జూపల్లి





**వీపనగండ్ల జూన్ 22 నవభూమి** యోగా సాధనతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కొల్లాపూర్ లో పతాంజలి యోగా సమితి ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. మంత్రి జూపల్లి ప్రజలు, విద్యార్థులతో కలిసి యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ,,, యోగా భారతీయ ఘన వారసత్వ సంపదని, యోగా ప్రాచీన సంస్కృతిలో ఒక భాగమని, మన జీవన విధానంలో వచ్చిన మార్పుల కారణంగా పడుతున్న ఇబ్బందులను అధిగమించడానికి ప్రాచీన జీవన విధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. యోగా, ధ్యానంతో మానసిక ఒత్తిడి, శారీరక రుగ్మతలను అధిగమించవచ్చాన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్న వయసు నుంచే యోగా, ధ్యానం, వ్యాయామాన్ని అలవాటు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నిత్యం ఒక గంట పాటు శారీరక వ్యాయామం చేయాలని, తద్వారా మానసిక, శారీరక సమతౌల్యం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**కాటారం, జూన్ 21 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ సూర్యనారాయణ ను కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు కాటారం డీఎస్పీ సూర్యనారాయణ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సన్మానం చేశారు.ఈ సందర్భంగా మండలం లోని పలు సమస్యలను నాయకులు డీఎస్పీ సూర్యనారాయణ దృష్టికి తీసుకువెళ్ళారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీమల సందీప్,కాటారం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటూరి మహేష్ గౌడ్,సురేందర్ రెడ్డి , చీర్ల సమ్మిరెడ్డి,కామిడి వెంకట్ రెడ్డి, చీర్ల తిరుపతి రెడ్డి,రాంరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలకు బోర్ మోటర్ డొనేషన్ చేసిన సామాజిక సేవ యూత్



**మహాముత్తారం జూన్21 నవభూమి:** మహాముత్తారం మండలం యామాన్ పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలకు సామాజిక సేవ యూత్ అధ్యక్షుడు రత్నం లక్ష్మణస్వామి 10వే రూపాయల విలువైన బోరు మోటర్ డొనేషన్ చేశాడు. స్థానిక ఉపాధ్యాయులు లక్ష్మణ స్వామి మంచితనాన్ని గుర్తించి కృతజ్ఞతా భావంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు సామాజిక సేవ యూత్ సభ్యులు జనగాం రాజారాం, రత్నం రఘు, జాడి తరుణ్ మంజునాథ్, విష్ణు, రవికృష్ణ, లక్ష్మీ రాజ్ పాల్గొన్నారు.

## కొడకండ్ల మండలంలో 6 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**పాలకుర్తి నవభూమి జూన్ 21** జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని ఏడునుతాల, నర్సింగపురం, రేగుల, రంగపురం, కొడకండ్ల, పాకాల, రామవరం, చేరుముందు తండా, మొండ్రై గ్రామాల్లో, భారీ స్థాయిలో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.ఎంజీ.ఎన్.ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రూ.4.64 కోట్లు వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన. సీఆర్ఆర్ నిధుల ద్వారా రూ.1.40 కోట్లు వ్యయంతో ఇంకా కొన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రెయిన్లకు శంకుస్థాపన.చేరువుముందు తండాలో పూర్తి అయిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.కొడకండ్ల గ్రామంలో ఎంజీ.ఎన్. ఆర్.ఈజీఎస్ నిధులతో నిర్మించిన రూ.1.50 కోట్ల విలువైన సీసీ రోడ్లు మరియు డ్రెయిన్ పనులను ప్రారంభించారు. 30 మంది లబ్దిదారులకు 12,55,000 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..ఇప్పటి వరకు మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించాం.ప్రతి గ్రామానికీ రోడ్డు, డ్రెయిన్, పంచాయతీ భవనాలు వంటి సదుపాయాలు తప్పనిసరి,ఈ దిశగా మా ప్రభుత్వం పని చేస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి అహర్నిశలు కొనసాగుతుంది అన్నారు.పాలకుర్తి నియోజకవర్గాన్ని తెలంగాణలో ఆదర్శంగా తీర్చిదిద్దే కృషి చేస్తున్నాం, అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన గోమాసే సచిన్



**భూపాలపల్లి/మహాముత్తారం జూన్21 నవభూమి:** ఇటీవల రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ లో భాగంగా ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మన్ కుమార్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన, మైనార్టీ శాఖ మాత్యులు గా ఎన్నికయినందున శనివారం రోజు తెలంగాణా సచివాలయంలో అధికారంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని నేతకానీ జాతీయ యువజన అధ్యక్షులు, కాంగ్రెస్ రాష్ట్ర యూత్ లీడర్ గోమాసే సచిన్ శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్చాము అందించి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నేతకానీ నాయకులు బీరెల్లి రజిని, తాటిపల్లి రాజబాబు పాల్గొన్నారు.

యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యం

## డీసీసీబీ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య

### మనవరాలితో కలిసి సత్తయ్య యోగాసనాలు

**అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 21 (నవభూమి ప్రతినిధి):** ప్రతిరోజు యోగాసనాలను ఆచరించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తుర్కయంజాల్ లోని తన నివాసంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని తన మానవరాలితో కలిసి శనివారం యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగాతో శరీరం, మనసు, ఆత్మ ఆరోగ్యంగా ఉంటాయన్నారు. యోగా చేస్తూ ఒత్తిడిని తగ్గించుకొని, ఆనందంగా జీవించాలని సూచించారు.



## అనారోగ్య సమస్యల పరిష్కారం యోగ తోనే సాధ్యం

### కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య



**కాటారం, జూన్ 21 నవభూమి ప్రతినిధి:**ప్రపంచం యోగ దినోత్సవం పురస్కరించుకొని శనివారం రోజున కాటారంలోని ఆదర్శనగర్ కాలనీ లోనీ షటిల్ కోర్టులో క్రీడాకారులు,కాలనీ వాసులు అందరు కలిసి ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు మన దేశం ఇచ్చిన అతి పెద్ద కానుక యోగ అని, యోగ ద్వారా ఒత్తిడిని తగ్గించడం,శరీరాన్ని సులభతరం చేస్తోందని, నిత్యం బిజీ జీవితంలో రాజకీయ నాయకులు, వ్యాపారులు,ఉద్యోగోలు అనేక ఒత్తిడిలను ఎదుర్కొంటున్నారని,దీని వలన అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.ప్రతి రోజు ఒక్క గంట సేపు యోగ చేయడం ద్వారా శారీరకంగా మానసికంగా ఉంటారనీ, అలాగే బీపీ,షుగర్ అనేక ఆరోగ్య సమస్యలు యోగతోనే దూరం అవుతాయని అని పేర్కొన్నాడు.ఈ కార్య క్రమంలో ఆదర్శ నగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్ యాదవ్,హాట్కర్ రమేష్ నాయక్,గడ్డం కొమురయ్య యాదవ్,ఉదరి లక్ష్మణ్,పెనుగొండ బాపు,చీర్ల లక్ష్మారెడ్డి,రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీఎస్పీ కి బీజేపీ పార్టీ నాయకుల సన్మానం




**కాటారం, జూన్ 21 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ సూర్యనారాయణ ను కాటారం మండల బీజేపీ పార్టీ ఆద్వర్యంలో బీజేపీ నేతలు డీఎస్పీనీ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మన భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు దుర్గం తిరుపతి,మండల అధ్యక్షులు పాగే రంజిత్,బండం మల్లారెడ్డి,జిల్లాల శ్రీశైలం యాదవ్,బొంతల రవి,సదానందం,డోలి అర్జయ్య,చీర్ల అశోక్ రెడ్డి,గండు మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి,మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దామరచర్ల సిపిఐ మండల కార్యదర్శిగా ఉదయ్ కుమార్ ఎన్నిక



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 21:-** దామరచర్ల ప్రజాసమస్యల పరి ష్కారానికై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ నేటికీ బలమైన శక్తిగా ముందుకు సాగుతున్నటువంటి పార్టీ దానిని నమ్ముకున్న వారికి సముచిత స్థానం కల్పిస్తుంది అనడంలో సందేహమే లేదని శుక్రవారం దామరచర్లలో జరిగిన 9వ మండల మహాసభలో పోలేపల్లి ఉదయ్ కుమార్ ను మండల నూతన కార్యదర్శిగా నియామకం. పోలేపల్లి ఉదయ్ కుమార్ విద్యార్థి స్థాయి నుంచి ఉద్యమం మండల పరిధిలోని బొత్తలపాలెం గ్రామానికి చెందిన పోలేపల్లి ఉదయ్ కుమార్ తన విద్యార్థి దశ నుండి గ్రామంలో భూసములను పెత్తందారులను సామాన్య ప్రజలకు అన్యాయం జరుగుతుందని తెలిసిన వెంటనే అక్కడ ప్రత్యక్షమై ఎక్కడికక్కడే ప్రశ్నించేవారు. గ్రామాలలో పేద ప్రజలను చైతన్యం చేసేందుకు తన వంతు కృషి చేశారు. 2005 సంవత్సరంలో ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నుండి కీలక బాధ్యతలు అప్పగించడంతో స్పా దించిన ఉదయ్ కుమార్ మాట్లాడుతూ అవకాశం ఇచ్చిన జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు,మాజీ మండల కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్, మండల సహాయకార్య దర్శి ధనావత్ శాంతామ్మ, సీనియర్ కామ్రేడ్ కు జమ్ముల కోటయ్య, నూతన మండల కార్యవర్గ సభ్యులు పేరుపొంగు లక్ష్మయ్య,కోట బాబు,రవి,డి నిర్మల తోట బాలు కోట అనపూర్ణ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మండల వ్యాప్తంగా సిపిఐ పార్టీని బలోపేతం చేసేందుకు తాను నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతూ కృషి చేస్తానని తెలిపారు.

## బీసీ ముఖ్యమంత్రి అయినప్పుడే జయశంకర్‌కు అసలైన నివాళి

### బీసీ నేత లింగంగౌడ్



**మిర్యాలగూడ నవభూమి జూన్ 21:-** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 14వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ అంకెలు, లెక్కలు ఆధారాలతో సహా ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సహేతుకంగా వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచిన మహా మనిషి జయశంకర్ అని అన్నారు. బీసీ ముఖ్యమంత్రి అయినప్పుడే జయశంకర్ కు అసలైన నివాళి అని లింగంగౌడ్ అన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, యర్రబెల్లి దుర్గయ్య, దోనేటి శేఖర్, జానపాటి రవి, బంటు సైదులు, సింగం నరేష్ యాదవ్, నక్క శేఖర్, కోలా యల్లయ్య పాల్గొన్నారు